క్లుప్తంగా

వైఎస్సార్ సీపీలో చేరిన 13 కుటుంబాలు


పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి

యర్రగొండపాలెం: పుల్లలచెరువు మండలం తెల్లగట్ల గ్రామానికి చెందిన 13 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. శనివారం యర్రగొండపాలెం మండలం నరసాయపాలెంలో ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో పాల్గొని వైఎస్సార్ సీపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. పార్టీలో చేరిన తెల్లగట్ల గ్రామానికి చెందిన మోరబోయిన మల్లయ్య, గూడెపు మల్లయ్య, కాయకోకుల పెద్ద వెంకటనారాయణ, ఆవుల చిన్నయ్య, మోరబోయిన గోవిందులు, కాయకోకుల చిన్న వెంకటనారాయణ, కాయకోకుల గంగయ్య, కె.నరసయ్య, వీరాంజనేయులు, వెంకటేశ్వర్లు, మూర్తయ్యలకు చంద్రశేఖర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీపీ కె.వెంకటయ్య, సర్పంచ్‌లు టి.సత్యనారాయణ రెడ్డి, ఆవుల కోటిరెడ్డి, ఎంపీటీసీ ఎల్.రాములు, పీఏసీఎస్ డైరెక్టర్ కె.జానకిరఘు, రావూరి సుబ్బారావు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వంలో రాష్ట్రాభివృద్ధి

గిద్దలూరు రూరల్: జగనన్న ప్రభుత్వంలో రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని గిద్దలూరు అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి సతీమణి కల్పన అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నగర పంచాయతీ పరిధిలోని 1వ వార్డు, 4వ వార్డులలో గణేష్‌నగర్, చిన్నమార్కెట్ సెంటర్, ఏబీఎం పాలేల్లో శనివారం ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. రాబోయే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కావాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వేయించాలన్నారు. నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, ఎమ్మెల్యే సోదరి పద్మ, వైస్ చైర్మన్‌లు ఆర్‌డీ రామకృష్ణ, కాతా దీపికా, కౌన్సిలర్లు మరియమ్మ, దొంతా లక్ష్మీదేవి, మానం బాలిరెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు షేక్ మస్తాన్ వలి, కంచిపల్లె సర్పంచి సమాధుల వెంకట రాజమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు బొప్పూరి మత్తయ్య, దేమా శ్రీరాములు యాదవ్, చేరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, గుళ్లా రామకృష్ణారెడ్డి, ఆర్యవైశ్య సంఘ నాయకులు పర్చూరి నాగేశ్వరరావు, కోటా సత్యనారాయణ, బాదం గోపాల్, పోలేపల్లె శివ, గర్రె వెంకట సుబ్బారావు, కాపు సంఘ నాయకులు కావేటి ఈశ్వర్‌నాయుడు, ముద్దర్ల శ్రీను, జానకి రంగనాయకులు, అంగం వాసు, పాలుగుళ్ల నరసింహారెడ్డి, గోపాల్‌రెడ్డి, సూరేపల్లె రామకృష్ణ, పాల్‌ప్రతాప్, నంద్యాల బాలసుబ్రహ్మణ్యం యాదవ్, పాముల శ్రీకాంత్ యాదవ్, నాసరి శ్రీను, బాలచెన్నయ్య, బండారు నిర్మలాదేవి, బెల్లం రమాదేవి, పాలుగుళ్ల అనసూయ, సునీల్‌రెడ్డి, అపర్ణరెడ్డి, మైనార్టీ నాయకులు గఫూర్, అబ్దుల్ పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు సీజ్

కురిచేడు: స్థానిక వినుకొండ రోడ్డులోని మద్యం దుకాణం పక్కన కూల్‌డ్రింక్ షాపులో అక్రమంగా నిల్వ ఉంచిన 39 మద్యం బాటిళ్లను సీజ్ చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. షాపు నిర్వాహకుడిని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

అభివృద్ధిలో నా మార్కు చూపిస్తా

● ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు


ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

మార్కాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో మార్కాపురం నియోజకవర్గం నుంచి వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా మొదటిసారి పోటీ చేస్తున్నానని.. జగనన్న ఆయన చేసిన అభివృద్ధిని చూసి నాకు ఓటేసి ఒక్క ఛాన్స్ ఇస్తే నా మార్కు అభివృద్ధి చూపిస్తానని ఎమ్మెల్యే అన్నా రాంబాబు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం శివాలయం బజారు, కోనేటి వీధి, తేరు బజారుల్లో కౌన్సిలర్లు డాక్టర్ చప్పిడి కనకదుర్గ, దొడ్డ భాగ్యలక్ష్మి, నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ తనకు ఎటువంటి వ్యాపారాలు, వ్యాపకాలు లేవని, ప్రజా సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానన్నారు. మీ ఆశీర్వాదాలు, దీవెనలు అందించి వచ్చే నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఒక ఓటు తనకు, మరొక ఓటు పార్లమెంటు అభ్యర్థిగా పోటీచేస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి వేసి గెలిపించాలని కోరారు. ఒంగోలు పార్లమెంటు అభివృద్ధి చెవిరెడ్డి, మార్కాపురం అభివృద్ధి తన బాధ్యత అన్నారు. తాను వేసే ప్రతి అడుగు మార్కాపురం నియోజకవర్గ అభివృద్ధి కోసమేనని, ప్రజల ఆశీస్సులతో రెండో సారి ప్రమాణస్వీకారం చేయబోయే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సహకారంతో రాష్ట్రంలోనే మార్కాపురం నియోజకవర్గాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతానన్నారు.

పూలు, హారతులతో ఘనస్వాగతం

ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటి దగ్గరకు వెళ్లిన రాంబాబుకు ప్రజలు పూలతో.. మహిళలు హారతులతో ఘనస్వాగతం పలికారు. జగనన్న ప్రభుత్వంలో తాము లబ్ధి పొందామని, మా ఓటు మీకేనని చెప్పారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబును పలువురు ఘనంగా సన్మానించారు. మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్‌లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, కౌన్సిలర్లు డి. హర్షిత, బుశ్శెటి నాగేశ్వరరావు, రోజ్ లిడియా, దొడ్డ నాగిరెడ్డి, ప్రసాద్, కొత్త కృష్ణ, సిరాజ్, రామకృష్ణారెడ్డి, సిరాజ్, సుస్మిత, కాల్వ దుర్గ, నాలి రజనీ, ఉత్తమ్, ఏఎంసీ డైరెక్టర్లు డాక్టర్ మగ్బుల్ బాషా, పీఎల్‌పీ యాదవ్, నజీర్ అహ్మద్, కరీంబాషా, టెంపుల్ చైర్మన్ కేశవరావు, పార్టీ ప్రధాన కార్యదర్శి బొగ్గరపు శేషయ్య, గాలయ్య, చాంద్‌బాషా, కరీం, అన్ను పాల్గొన్నారు.

త్వరలో మంచినీటి సమస్యకు పరిష్కారం


డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డికి గజమాలతో స్వాగతం పలుకుతున్న ప్రజలు

● డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి

దొనకొండ: దర్శి నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సంబంధించిన గ్రామాల్లో త్వరలో మంచి నీటి సమస్యను పరిష్కరిస్తామని, లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగర్ జలాలతో ప్రతి ఊరి చెరువులకు నీరు నింపుతామని, తాగు, సాగుకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కృషి చేస్తామని వైఎస్సార్ సీపీ దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి తెలిపారు. మండలంలోని గంగదేవిపల్లి, పెదన్నపాలెం, ఎస్ఎస్‌పల్లి, సంగాపురం, వెంకటాపురం, ఇండ్లచెరువు, భూమనపల్లి, మంగినపూడి, రామాపురం, లక్ష్మీపురం గ్రామాల్లో ఆయన శనివారం పర్యటించి వైఎస్సార్ సీపీ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి మాట్లాడారు. 18వ తేదీ ఉదయం 10 గంటలకు తాను నామినేషన్ వేస్తున్నానని, మీరందరూ కలిసికట్టుగా కదిలి రావాలని పిలుపునిచ్చారు. అవసరమైన వారికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామని, గ్రామాల్లో భూ సమస్య ఉందని, తాను ఎమ్మెల్యేగా, జగనన్న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత గ్రామాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకుంటామన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండల ఇన్‌చార్జి కాపా రమణారెడ్డి, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గొంగటి శ్రీకాంత్‌రెడ్డి, మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ గుంటు పోలయ్య, దర్శి మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ మిల్లర్ బుజ్జి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహకారం


బ్రాహ్మణ సంఘ నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

మార్కాపురం: పట్టణంలోని కొండారెడ్డి కాలనీలో బ్రాహ్మణ సేవా సంఘం తలపెట్టిన బ్రాహ్మణ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తానని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే అన్నా రాంబాబు చెప్పారు. శనివారం పట్టణంలోని శివాలయం వీధిలో ఇంటింటి ప్రచారంలో వచ్చిన రాంబాబును బ్రాహ్మణ సంఘ నాయకులు ఓరుగంటి మల్లిక్ తదితరులు కలిసి నిర్మాణానికి ఎమ్మెల్యే, ఎంపీ నిధులు మంజూరు చేయించేలా చూడాలని కోరగా ప్రభుత్వ పరంగా అవకాశం ఉంటే సహకరిస్తానని, లేదా తన సొంత నిధులు ఇస్తానని హామీ ఇచ్చారు.

పోలింగ్ రోజు అప్రమత్తంగా ఉండాలి


ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్న సబ్ కలెక్టర్

మార్కాపురంటౌన్: ఈ ఏడాది మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ ఆఫీసర్లు, అసిస్టెంటు పోలింగ్ ఆఫీసర్లు అప్రమత్తంగా ఉండి విధులు నిర్వర్తించాలని సబ్‌కలెక్టర్ రాహుల్‌మీనా తెలిపారు. శనివారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పీఓ, ఏపీఓలకు రెండో విడత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ రాహుల్‌మీనా మాట్లాడుతూ పోలింగ్ రోజున ఈవీఎంల పనితీరును పరిశీలించాలని, ఏవైనా ఈవీఎంలు పనిచేయకుంటే ఆ సమస్యను ఎలా పరిష్కరించుకోవాలో వివరించారు. డీఏల్‌డీఓ సాయికుమార్, పోలింగ్ అబ్జర్వర్లు, పీఓలు, ఏపీఓలు పాల్గొన్నారు.

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ

పెద్దదోర్నాల: మండల పరిధిలోని ఐనముక్కలలో శనివారం నిర్వహించిన ధ్వజస్తంభ ప్రతిష్ఠ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలో నిర్వహించిన కార్యక్రమంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ వంశపారంపర్య అర్చకులు కాకర్ల లక్ష్మీప్రసాద్ స్వామి ఆధ్వర్యంలో మంగళ వాద్య గోష్ఠి, వేదపారాయణం, శ్రీవిష్వక్సేనార్చనాదులు, తత్వన్యాసహోమాలు, ధాన్యాధివాసం, లక్ష్మీ సహస్రనామ స్తోత్రనారాయణము, గర్తన్యాసములు, పిండికాపూజ, యంత్ర స్థాపనలు, ఆలయ ధ్వజ స్తంభాల ప్రతిష్ఠ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు భక్తిశ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొని నూతనంగా ప్రతిష్ఠించిన ధ్వజ స్తంభానికి కొబ్బరి కాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. నవధాన్యాలు, పంచ లోహాలను సమర్పించుకున్నారు. అనంతరం స్వామి వారి శాంతి కళ్యాణ మహోత్సవాన్ని అర్చకులు వేద మంత్రోచ్ఛరణల నడుమ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భారీ అన్నదానం చేశారు. భారీగా హాజరు కావడంతో సందడి వాతావరణం నెలకొంది.

బీసీ నాయకుడిని కలిసిన ఎమ్మెల్యే కేపీ


ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డిని సన్మానిస్తున్న కంచర్ల కోటయ్య గౌడ్

గిద్దలూరు రూరల్: పట్టణానికి చెందిన గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కంచర్ల కోటయ్య గౌడ్‌ను వైఎస్సార్ సీపీ గిద్దలూరు అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి శనివారం ఆయన నివాస గృహంలో కలిశారు. గిద్దలూరులో బీసీ భవన నిర్మాణంలో జాప్యానికి నిరసనగా కోటయ్యగౌడ్ ఇటీవల తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. దీనిపై పునరాలోచించుకోవాలని కోటయ్యగౌడ్‌ను కేపీ నాగార్జునరెడ్డి కోరారు. బీసీ భవనానికి సరిపడా నిధులు కేటాయించేందుకు తన వంతు సహకారాలు అందిస్తామంటూ హామీ ఇవ్వడంతో కోటయ్యగౌడ్ సంతృప్తి చెందుతూ ఎమ్మెల్యేకు శాలువాతో ఆహ్వానిస్తున్న వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేస్తామని, గౌడ కులస్తుల మద్దతు వైఎస్సార్ సీపీకి ఉంటుందని స్పష్టం చేశారు. ఆయన వెంట ఎర్రగొండపాలెం ఎంపీపీ కిరణ్‌కుమార్ గౌడ్, సర్పంచి కేశయ్య గౌడ్ ఉన్నారు.

ముఖ్యమంత్రిగా మళ్లీ జగనన్నే


కేశినేనిపల్లి ప్రచారంలో తాటిపర్తి

● వైఎస్సార్ సీపీ అభ్యర్థి తాటిపర్తికి ఘన స్వాగతం

త్రిపురాంతకం: పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కాంక్షించిన ముఖ్యమంత్రి జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేసేందుకు సిద్ధంగా ఉండాలని వైఎస్సార్ సీపీ యర్రగొండపాలెం అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ పేర్కొన్నారు. మండలంలోని కేశినేనిపల్లి, గొల్లవాండ్లపల్లిల్లో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. తాటిపర్తి చంద్రశేఖర్‌కు అడుగడుగునా మహిళలు ఘన స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో వచ్చిన యువకులు కేరింతలు కొడుతూ జై జగన్ అంటూ నినదించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా తనతో పాటు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డికి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. జగనన్న సంక్షేమ ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తెచ్చుకుంటామని ప్రజలు హామీ ఇచ్చారు. పశ్చిమ ప్రకాశంలో వెలుగొండ ప్రాజెక్టును ప్రారంభించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదని వివరించారు. పార్టీ పరిశీలకుడు వెన్నా హనుమారెడ్డి, ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ కన్వీనర్ ఎస్.పోలిరెడ్డి, మహిళా జిల్లా సహాయ కార్యదర్శి సరళ, ఎంపీటీసీ శారద, సచివాలయ కన్వీనర్ చల్లా యల్లారెడ్డి, పార్టీ నాయకులు గురవరెడ్డి, రహ్మాన్, రంగబాబు, సుబ్రహ్మణ్యం, కోట సుబ్బారెడ్డి, శంభిరెడ్డి, వెంకటరెడ్డి, కోటిరెడ్డి, భాస్కరరెడ్డి, బాలు, కోటయ్య, నాగేశ్వరరావు, ఏసేబు, శ్రీనివాసరెడ్డి, బాలకోటిరెడ్డి, మల్లికార్జున్, గాలెయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కేపీ దంపతుల ప్రత్యేక పూజలు


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కేపీ దంపతులు

గిద్దలూరు రూరల్: మండలంలోని కె.ఎస్.పల్లె పోలేరమ్మ తిరునాళ్ల మహోత్సవం సందర్భంగా వైఎస్సార్ సీపీ గిద్దలూరు అభ్యర్థి, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, ఆయన సతీమణి కల్పనారెడ్డిలు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. పోలేరమ్మ మహాకుంభాభిషేక మహోత్సవంలో పాల్గొని పూజలు చేశారు. గ్రామ దేవత పోలేరమ్మ ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని నాగార్జునరెడ్డి ఆకాంక్షించారు. ఎంపీపీ కడప లక్ష్మి, మాజీ ఎంపీపీ కడప వంశీధరరెడ్డి, మండల కన్వీనర్ పూలి రామకృష్ణారెడ్డి, పోలేరమ్మ దేవస్థానం కమిటీ చైర్మన్ అంబటి బాలరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బి.ఓబులరావు యాదవ్, నాయకులు నర్రాల లక్ష్మీరెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీని ఆదరించండి


ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సోదరి పద్మారెడ్డి

అర్ధవీడు (బేస్తవారిపేట): రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆదరించాలని ఆ పార్టీ గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సోదరి పద్మారెడ్డి అన్నారు. మండలంలోని కాకర్లలో శనివారం ఆమె ఇంటింటా ప్రచారం చేశారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే తిరిగి జగనన్ననే సీఎం చేసుకుందామన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా కేపీ నాగార్జునరెడ్డిని, ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. జెడ్పీటీసీ చెన్ను విజయ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చేగిరెడ్డి పోతిరెడ్డి, మాజీ ఎంపీపీ రవికుమార్ యాదవ్, జేసీఎస్ మండల కన్వీనర్ ఏరువా కృష్ణారెడ్డి, సర్పంచ్ రంగమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు పి.గౌరీ పాల్గొన్నారు.

ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలు


ఎమ్మెల్యే అన్నా, జంకెకు స్వాగతం పలుకుతున్న నాయకులు

మార్కాపురం రూరల్: జగనన్న పాలనలో ఇంటివద్దకే ప్రభుత్వ సేవలు అందుతున్నాయని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. మే 13న జరిగే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో మార్కాపురం వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, ఒంగోలు పార్లమెంటు వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. శనివారం బిరుదుల నరవ, ఎల్‌బీఎస్ నగర్, అయ్యవారిపల్లి, చింతగుంట్ల తదితర గ్రామాల్లో వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డితో కలిసి పర్యటించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన హామీల్లో 98 శాతాన్ని నెరవేర్చి ప్రజల మనసుల్లో నిలిచిపోయారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నాకు గ్రామస్తులు, మహిళలు ఘనస్వాగతం పలికారు. ఈసారి మా ఓటు మీకేనంటూ హామీ ఇచ్చారు. ఎంపీపీ బండి లక్ష్మీదేవీ కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ నారు బాపన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఎం. పోలయ్య, సర్పంచ్ సింగెపోగు తిరుమలమ్మ, ఎంపీపీటీసీ శేఖర్, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ పొందుగుల శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ సత్యనారాయణ యాదవ్, మాజీ జెడ్పీటీసీ జవ్వాజి రంగారెడ్డి, నాయకులు బట్టగిరి తిరుపతిరెడ్డి, సుబ్బారెడ్డి, చలమారెడ్డి, బాలవెంకటరెడ్డి, శివారెడ్డి, కొండారెడ్డి, వెంకటరెడ్డి, వీరారెడ్డి, బొగ్గ రవికుమార్‌రెడ్డి, నాగరాజప్ప గౌడ్, నందిగం సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే సుభిక్ష పాలన

● వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి


ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి

యర్రగొండపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సుభిక్ష పాలన అందించారని, పేద వర్గాల కోసం నవరత్నాల పథకాలు ప్రవేశపెట్టి కుల, మత, వర్గ, పార్టీలకు అతీతంగా ప్రతి గడపకు చేరవేసే విధంగా చర్యలు తీసుకున్నారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని నరసాయపాలెం, బోయలపల్లె, గురిజేపల్లి గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల జగనన్న పాలనలో సంక్షేమ పథకాల కోసం రూ.4.75 లక్షల కోట్లు ఖర్చు పెట్టారని, ఆ నిధులను దళారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారుల అకౌంట్‌లో జమ చేశారని చెప్పారు. 2014–19లో చంద్రబాబు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని, జన్మభూమి కమిటీల సిఫార్సులు ఉన్న టీడీపీ వర్గీయులకే ప్రభుత్వ పథకాలు అందేవని విమర్శించారు. ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తాటిపర్తి కోరారు. ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ విజయభాస్కర్, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ ఎం.బాలగురవయ్య, ఏఎంసీ డైరెక్టర్లు కందుల సత్యనారాయణ చౌదరి, జయరావ్, సర్పంచ్‌లు ఆర్.అరుణాబాయి, ఫిలిప్, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు సాబీర్ బాషా, మండల సచివాలయాల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, పల్లె సరళ కుమారి, నాయకులు వై.వెంకటేశ్వరరెడ్డి, రావూరి సుబ్బారావు, బి.బాలచెన్నయ్య, కొర్రపోలు సుందర్, గాయం వెంకటేశ్వరరెడ్డి, యోగయ్య, కొల్ల వెంకటేశ్వర్లు, మన్నె వెంకటేశ్వర్లు, మాగులూరి వెంకటేశ్వర్లు, వెన్నా రామిరెడ్డి, కందుల కోటిరెడ్డి, కందుల కాశిరెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరిక


వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నాయకులు

గిద్దలూరు రూరల్: వైఎస్సార్ సీపీ గిద్దలూరు అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి సోదరుడు కృష్ణమోహన్‌రెడ్డి సమక్షంలో శనివారం ఒంగోలు రోడ్డులోని కంటైనర్ కార్యాలయంలో కంభం మండలం లింగాపురం గ్రామానికి చెందిన రామిరెడ్డి, చిన్నవెంకటరెడ్డి, బి.బాలగంగాధర్, ఎన్.శ్రీనివాసులు, పి.నరసింహులు, ఖాశీంవలితో పాటు 20 కుటుంబాల వారు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. కృష్ణమోహన్‌రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

మృతుడికి తాటిపర్తి నివాళి


మృతుడికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి

యర్రగొండపాలెం: వైఎస్సార్ సీపీ నాయకుడు షేక్ వలి తండ్రి షేక్ ఖాశిం సాహెబ్ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ మండలంలోని గురిజేపల్లి గ్రామానికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి ఉన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించండి


పొదిలి 11వ వార్డులో ఇంటింటా ప్రచారం చేస్తున్న అనుషా

పొదిలి రూరల్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని మార్కాపురం అభ్యర్థి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు కోడలు అన్నా అనుషా ఓటర్లను కోరారు. శనివారం పొదిలి విశ్వనాథపురం 11వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా భర్త కృష్ణ చైతన్యతో కలిసి విశ్వనాథపురంలోని ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రచారానికి వచ్చిన అనుషాకు స్థానికులు పూలమాల వేసి ఘనస్వాగతం పలికారు. ఆమె మాట్లాడుతూ అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పట్టణ కన్వీనర్ ఎస్‌కె నూర్జహాన్ బేగం, దోర్నాల వరలక్ష్మమ్మ, మెట్టు రమణమ్మ, వాకా రమాదేవి, గొలమారి నాగమణి, గౌసియాబేగం, గుంటూరి అనురాధ, కొండారాధ, భూమా పద్మావతి, తాతా లక్ష్మి సింధూరి, కొత్తూరి లక్ష్మి ప్రసన్న, మాధవి, హరిత, సుభాషిణి, జ్యోతి ఉన్నారు.

పేద ప్రజల సంక్షేమమే జగనన్న ధ్యేయం

● డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి


బూచేపల్లి ప్రచారానికి వచ్చిన ప్రజలు

దొనకొండ: పేద బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటూ వారి సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేసేది జగనన్న అని, అలాంటి పరిపాలనలో ప్రజలు సుభిక్షంగా ఉంటారని వైఎస్సార్ సీపీ దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. మండలంలోని రుద్రసముద్రంలో మన ఊరికి మన శివన్న కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఎస్సీపాలెం చర్చిలో, ఆలయంలో శివప్రసాదరెడ్డి దంపతులు పూజలు చేశారు. గ్రామస్తులు, మహిళలు వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ జగనన్న పేదలకు అందించే పథకాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతున్నాయని, ఎలాంటి దళారి వ్యవస్థకు చోటు లేదన్నారు. చంద్రబాబునాయుడు 2014లో 600 హామీలు ఇచ్చారని, ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని, అలాంటి బాబుకు 2024 ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ప్రజలకు శివన్న పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ బూచేపల్లి కుటుంబం దర్శిలో నివాసం ఉంటూ ప్రజలకు దగ్గరగా ఉంటోందన్నారు. ఏ కార్యకర్త ఫోన్ చేసినా వెంటనే స్పందించి పరిష్కరిస్తామన్నారు. తమ కుటుంబానికి న్యాయం చేయడం తప్పా అపకారం చేసే ఆలోచన లేదన్నారు. మండల ఇన్‌చార్జి కాపా రమణారెడ్డి, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, వైఎస్సార్ సీపీ జిల్లా యూత్ అధ్యక్షుడు గొంగటి శ్రీకాంత్‌రెడ్డి, మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ గుంటు పోలయ్య, ఎంపీటీసీ ఈరెళ్ల అల్లూరమ్మ, ఆది సుబ్బారావు, మందగిరి ఆంటోబాబు, వల్లపునేని వీరయ్యచౌదరి, దుగ్గెంపూడి నాగేశ్వరరావు, ఐనోలు వెంకటేశ్వర్లు, దాసరి చిన్నబాబు, చెన్నుబోయిన గురుమూర్తి, ఏగినాటి శేషయ్య, కాలూరి అజయ్‌రమణ, గొంగటి పోలిరెడ్డి, ఎగ్గోని కృష్ణారెడ్డి, ఐలూరి శ్రీనివాసరెడ్డి, వెన్నపూస చెంచిరెడ్డి, పత్తికొండ వెంకటసుబ్బయ్య, చీర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మైనారిటీలంతా వైఎస్సార్ సీపీ వైపే


మాట్లాడుతున్న జెడ్పీటీసీ మాజీ సభ్యుడు జాకీర్

కంభం: తాను వైఎస్సార్ సీపీలోనే ఉంటానని, తెలుగుదేశంలోకి చేరే ప్రసక్తే లేదని కంభం మాజీ ఎంపీటీసీ ఎస్ఎండీ ఇస్మాయిల్ స్పష్టం చేశారు. శనివారం ఉదయం తనను కొందరు టీడీపీ నాయకులు టిఫిన్ చేద్దామని అర్బన్ కాలనీకి తీసుకెళ్లి బలవంతంగా ఆ పార్టీ కండువా కప్పారని తెలిపారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రతి పక్షపార్టీల్లోని కొంతమంది మైనారిటీలను, పెద్దలను, కొన్ని సామజివర్గాల వారికి బలవంతంగా కండువాలు వేసే కార్యక్రమాలు మొదలు పెట్టారని, అందులో భాగంగానే మాజీ ఎంపీటీసీ ఇస్మాయిల్‌ను బలవంతంగా తీసుకెళ్లి కండువా వేశారని, ఇలాంటి రాజకీయాలు మానుకోవాలని, రాజకీయం హుందాగా చేయాలని, బలవంతపు రాజకీయాలు చేయకూడదన్నారు. మైనారిటీలతో పాటు ఇతర సామాజి వర్గాల ప్రజలందరూ వైఎస్సార్ సీపీ వైపే ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ ఘన విజయం సాధించబోతోందన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు ఆరీఫ్, బాషు, మున్నా, బాబు పాల్గొన్నారు.

నేడు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి పర్యటన

యర్రగొండపాలెం: వైఎస్సార్ సీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఆదివారం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అధ్యక్షతన ఉదయం 9 గంటలకు త్రిపురాంతకం, 11 గంటలకు పుల్లలచెరువు, మధ్యాహ్నం 2 గంటలకు యర్రగొండపాలెం, సాయంత్రం 5 గంటలకు పెద్దారవీడు, రాత్రి 7.30 గంటలకు పెద్దదోర్నాల మండలాల్లో జరిగే ఆత్మీయ పరిచయ కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారని తాటిపర్తి క్యాంప్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పరిచయ కార్యాక్రమంలో ఆయా మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గృహ సారథులు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొనాలని కోరింది.